ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 079 ఆదివారం 04-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

నేడే "ఆకాశవాణి"లో షైన్ విద్యార్థుల కార్యక్రమం..





ప్రత్యక్ష సాక్షి... వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండలోని 4వ డివిజన్ కిషన్ పురలోని షైన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆకాశవాణి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారి లోకం శీర్షికన పిల్లల కార్యక్రమంలో భాగంగా 20 మంది విద్యార్థులు వరంగల్ ఆకాశవాణి కేంద్రంలో పాటలు,నాటిక, పద్యాలు, స్కిట్,ప్రసంగం,కథ, జీకే తో పాటు సూక్తులు తదితర అంశాల్లో పాల్గొని ప్రతిభ చాటారు.విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంపొందించడానికి ఇది ఎంతో దోహదం చేస్తుందని షైన్ ఉన్నత పాఠశాల చైర్మన్ కుమార్ యాదవ్ అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు,వివిధ సహ పాఠ్య కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడానికి,స్టేజ్ ఫియర్ పోగొట్టడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.చదువుతో పాటు వివిధ రంగాల్లో విద్యార్థులకున్న ప్రతిభను గుర్తించి ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి తోడ్పాటును అందించిన పాఠశాల హెడ్మాస్టర్ కవిత రాణి, గైడుగా వ్యవహరించిన ఉపాధ్యాయులు జయరాజు ను అభినందించారు.ఈ కార్యక్రమానికి అవకాశం కల్పించినటువంటి ఆకాశవాణి ప్రోగ్రాం హెడ్ ఇల్లందుల రవికుమార్ కు,ప్రోగ్రాం ఇంచార్జ్ నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 4వ తేది ఆదివారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఆకాశవాణి వరంగల్ కేంద్రం ద్వారా షైన్ ఉన్నత పాఠశాల పిల్లలు ప్రదర్శించిన కార్యక్రమం ప్రసారం అవుతుందని తెలిపారు.కార్యక్రమానికి సహకరించినటువంటి ఉపాధ్యాయులకు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా అభిలాష్ జన్మదిన వేడుకలు.. వికలాంగులకు అన్నదానం..

ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో శనివారం కొమురవెల్లి లక్ష్మీ భాస్కర్ దంపతుల చిన్న కుమారుడు అభిలాష్ (యు.ఎస్.ఎ) పుట్టినరోజు సందర్భం గా మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం జరిగింది,,, ఈ సందర్భంగా వికలాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ అభిలాష్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు...

ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్మదినాన్ని, పెళ్లిరోజులను పురస్కరించుకొని వికలాంగులకు అన్నదానం చేయడం, వారి మధ్య వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు..

ఈ కార్యక్రమం లో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), తాటిపల్లి



భూపతి, కత్తెర్ల చందర్ , ముంజ శ్రీనివాస్ , నందాల శ్రీనివాస్, కొమురవెల్లి హరీష్ , గజ బింకర్ భరత్, దేశెట్టి రమేశ్, వికలాంగుల కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పశ్చిమ అభివృద్ధి..

పసలేని ప్రతిపక్ష నేతల విమర్శలు.. ప్రజలు విశ్వసించరు..

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రజల అభ్యున్నతి, అభివృద్ధ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా ప్రజల అవసరాలకు అనుగు ణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన గడిచిన 33 నెలల్లో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. శనివారం 31వ డివిజన్ పరిధిలోని అవంతి స్కూల్ కాలనీ, హంటర్ రోడ్ విశాల్ మార్ట్ ఆవరణ, సూర్యోదయ కాలనీ, శ్రీరామ్ హిల్స్, హంటర్ హిల్స్ రోడ్ నంబర్ 3 ప్రాంతా ల్లో సుమారు రూ. 2.60 కోట్లతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధు లు, కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రజలు, సంబంధిత అధికారులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి డివిజన్ లో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయి స్తోందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పనులను కూడా వేగంగా చేపడుతున్నామని తెలిపారు.

ప్రజల అభ్యున్నతి, నియోజక వర్గ సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు జరుగు తుండటాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజలను తప్పు దోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మ వద్దని, క్షేత్రస్థాయిలో జరుగు తున్న అభివృద్ధి పనులను ప్రజలు స్వయంగా పరిశీలిం చాలని కోరారు. నియోజకవ ర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,డివిజన్ ఇంచార్జ్ మార్క విజయ్ కుమార్,మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, జిల్లా నాయకులు మామిండ్ల సురేష్, డివిజన్ అధ్యక్షుడు సత్తు రమేష్,మాజీ అధ్యక్షులు సురేందర్, నాయకులు వేణు,కృష్ణ,అభిలాష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దశరథ్‌ని కలిసిన వన్నాల వెంకట రమణ..

ప్రత్యక్ష సాక్షి, రంగసాయిపేట

ఈ రోజు హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శి దశరథ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ కేంద్ర , రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు కొత్తగా నియమింపబడ్డ రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శి దశరథ్ డాక్టర్ వన్నాల వెంకటరమణ గారితో మాట్లాడుతూ ఇకనుండి వరంగల్ జిల్లా కేంద్రంగా తన ప్రణాళికను మరియు పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నానని తెలిపారు. త్వరలో వరంగల్ పర్యటన ఉంటుంది అని వారు తెలియచేశారు. ఇందుకు బదులుగా డాక్టర్ వన్నాల వెంకటరమణ, దశరథ్ గారికి హృదయ పూర్వకంగా ఆహ్వానం



పలికారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ , మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో ద్వితీయ బహుమతి..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం చాలా గొప్ప విషయం మరియు స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహంతో అద్భుతాలు సృష్టించ వచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు పాఠశాలకు చెందినటువంటి విద్యార్థినికి జాతీయస్థాయి వ్యాసరచన పోటీలలో ద్వితీయ బహుమతి రావ డం పట్ల శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'నేషనల్ కాంపిటీషన్ ఆన్ ఎస్సే రైటింగ్ ఇన్ ఫిజిక్స్ పోటీల్లో స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన అండ్రియ మదన్ జోస్, 8వ తరగతి, జాతీయ స్థాయిలో ద్వితీయ (2వ) బహుమతి సాధించి అద్భుత ప్రతిభ కనబరిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..



ఎల్ఓసి అందజేత..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో రెండు లక్షల 50 వేల ఎల్ఓసి చెక్ అందజేత, పెగడపల్లి మండలంలోని ఏడు మోటలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇరవేణి రాజమల్లు గారి సతీమణి ఈరవేణి లక్ష్మి గారు కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి గారు మరియు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రెండు లక్షల 50 వేల చెక్కును సాంక్షన్ చేశారు ఆ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి గారు పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ



సభ్యులకు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఏడు మోటలపల్లి సర్పంచ్ మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి సర్పంచులు సంధి రాజమణి మల్లారెడ్డి, బండారి మనమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అజ్మీర రజిత కుమార్ నాయక్ పెండ్లి మహేష్ సలిందుల రవి ఈరవేణి రమేష్ చిలువేరి శ్రీనివాస్ మేక అనంతరెడ్డి ఓరుగల కొమరయ్య ఉమ్మెత్తుల పాపిరెడ్డి పాల్గొన్నారు

రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలి : మసాలా శంకర్..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి, రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ రూ. 10 వేలకు తగ్గకుండా పెంచాలని మందమర్రి డివిజన్ సింగరేణి రిటైర్ కార్మికుల అసోసియేషన్ అధ్యక్షుడు వాసాల శంకర్, కార్యదర్శి నెల్లి వీరయ్య, సింగరేణి యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని, యూనియన్ నాయకులను కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ప్రస్తుతం రూ. 350 నుంచి రూ. 1,000లోపు పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ కార్మికులు సుమారు 20 వేల మంది ఉన్నారని వారికి కనీస పెన్షన్ రూ. 10 వేలకు పెంచేలా రాబోయే 12వ వేజ్ బోర్డు ఒప్పందంలో యూనియన్ నాయకులు ప్రతిపాదించాలని వారు కోరారు.అదేవిధంగా సొంత ఇళ్లు లేని రిటైర్డ్ కార్మికులకు ఇంటి స్థలం లేదా 250 గజాల వరకు ఖాళీ స్థలం కేటాయించేలా అలాగే ఖాళీగా ఉన్న సింగరేణి కోటర్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు అందిస్తున్న హెల్త్ కార్డు



పరిమితిని ప్రస్తుత రూ. 8 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రిటైర్మెంట్ కార్మిక అసోసియేషన్ కోశాధికారి అసం కొమురయ్య, సంయుక్త కార్యదర్శి పోల్ సంపత్, ఉపాధ్యక్షులు జక్కం రాజన్న, రాజేష్, నాయకులు ఎం.డి. ఖలీల్, సీహెచ్. గట్టయ్య, వీరయ్య, దాసరి ఎల్లారం, ఏ. మదనయ్య, ఎం. రాజలింగు, మల్లేశం, రామారావు, జి. భూమయ్య, ఎం. వీరస్వామి, పి. రాజేశం, జె. రవి, తదితరులు, పాల్గొన్నారు.

మంథనిలో ఆర్టీసీ ఎన్నికల ప్రచారం..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ మరియు బహుజన వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు శ్రీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా మంథని బస్ డిపోలో ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ కార్మికుల హక్కులు, ప్రభుత్వంలో విలీనం, పెండింగ్ బకాయిలు, ఉద్యోగ భద్రత కోసం బహుజన వర్కర్స్ యూనియన్ (బిడబ్ల్యుయు)కు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ కుర్మ, బి డబ్ల్యు యు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కేంసారపు కోమల, (ఏకలవ్య), బిడబ్ల్యుయు రాష్ట్ర కార్యదర్శి రామచంద్రంలి మరియు మెరుగు చందర్ యాదవ్‌లి – జిల్లా అధ్యక్షులు, మెరుగు సతీష్ గౌడ్ – జిల్లా ఉ పాధ్యక్షులు, కాంపెల్లి స్వామి – జిల్లా జాయింట్ సెక్రటరీ, వెంగల కృష్ణ – పెద్దపల్లి మండల అధ్యక్షులు, కలబోయిన సంపత్ ముదిరాజ్ ఎస్లావత్ విజయ్ మరియు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

3లో

అందానికి ఆహారం

తెలంగాణ ఉద్యమ కళాకారునికి అండగా నిలవాలి

(కిషన్, ప్రత్యక్షసాక్షి ప్రతినిధి, మహాదేవపూర్)

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో పాటకు ప్రత్యేక స్థానం ఉంది. ఉద్యమ వేదికలపై తన గళంతో ప్రజలను చైతన్యపరిచి, వేలాది వేదికల్లో లక్షలాది మందిని ఉద్యమబాట పట్టించిన తెలంగాణ ఉద్యమ కళాకారుల్లో అన్నారం గ్రామానికి చెందిన సెగ్గం శ్రావణ్ కుమార్ ఒకరు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో నిరుపేద కుటుంబంలో లింగయ్య, పోచమ్మ దంపతులకు జన్మించిన శ్రావణ్ కుమార్‌కు చిన్నతనం నుంచే పాటలంటే ఎంతో మక్కువ. ఏడో తరగతి నుంచే పాటల ప్రయాణాన్ని ప్రారంభించిన ఆయన.. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో చదువును సైతం పక్కనపెట్టి ఉద్యమబాట పట్టారు.తన తండ్రిని కోల్పోయి ఎన్నో కష్టాలు పడ్డాడు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్యమ వేదికలపై తన పాటలతో గళమెత్తారు. మారుమూల గ్రామం నుంచి వచ్చినప్పటికీ తనదైన శైలిలో జానపద గీతాలను ఆలపిస్తూ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని



నింపారు. వేలాది వేదికలపై పాటలు పాడి లక్షలాది మందిని చైతన్యపరిచిన ఆయన సేవలు తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ప్రత్యేకంగా నిలిచాయి.

సేవా సంకల్ప అభియాన్‌లో చింతకుంట చెరువు శుభ్రం

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్



ప్రత్యక్ష సాక్షి జగిత్యాల

'సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ ఆధ్వర్యం లో జగిత్యాల చింతకుంట చెరువు వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమశీ నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ భోగ శ్రావణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు, పూదరి అరుణ హాజర య్యారు. నాయకులు, కార్యకర్తలు చింతకుంట చెరువు పరిసరాలను శుభ్రం చేసి,చెత్తాచెదారశీ తొలగించి స్వచ్ఛతపై ప్రజలకవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, వీధి, గ్రామం, పట్టణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

ప్రధాన మోదీ స్వచ్ఛతను ప్రజా ఉద్యమంగా మార్చే లక్ష్యంతో ప్రారంభించిన స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెరిగిందని తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమాలు కేవలం ఒకరోజుకే పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగా లన్నారు. చెత్త రహిత పరిసరాలు, పరిశుభ్ర నీరు ఆరోగ్యకర వాతావరణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. చెరువులు, కాలువలు, పార్కులు, రహదారులు, ప్రజా ప్రదేశాల్లో చెత్త వేయక ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత లోపించడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది వివిధ అనారోగ్య సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రజారోగ్యాన్ని కాపాడుకో వచ్చన్నారు. "స్వచ్ఛతే ఆరోగ్యానికి తొలి మెట్టు" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, స్వచ్ఛత చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఇతరులకు కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీనివాస్,మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, కౌన్సిలర్లు సిరిపురం లత శ్రీనివాస్, నిమ్మల నాగరాజు, గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, జిల్లా కన్వీనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాత రమేష్ ఆఫీస్ కార్యదర్శి జుంబర్తి దివాకర్, వివిధ మోర్చాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

కాశేశ్వరం ఎస్సై సురేష్‌కు కాంగ్రెస్ నాయకులు ఘన సన్మానం..



(కిషన్, ప్రత్యక్షసాక్షి, మహాదేవపూర్)

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ గారిని అన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య,మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కోడిపెల్లి చిన్నమల్లు,వార్డ్ సభ్యులు నాగునూరి మొండయ్య,సెగ్గం శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉప అధ్యక్షులు ,బొమ్మేనా రమేష్, బెల్లంపల్లి కర్ణాకర్, పనేం సమ్మరాజు రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎస్సై సురేష్ గారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కాళేశ్వరం పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.

వెంకటస్వామి జయంతి ఏర్పాట్ల కొరకు వినతి..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ని మరియు మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ ని కలిసి ఈ నెల 5 న సోమవారం నిర్వహించే మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామి 97వ జయంతి కార్యక్రమం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఏర్పాట్ల గురించి టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి, కాకా యువసేన సభ్యులు ఆరెపల్లి రాహుల్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ గాజుల రాజమల్లు, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్, మాజీ సర్పంచ్ బొల్లం లక్ష్మణ్, నాయకులు జొన్నల రవీందర్, దరాడే శ్యామ్,గడ్డం సతీష్, కనుకుంట్లశ్రీనివాస్,దేవేందర్ పటేల్ తదితరులు ఉన్నారు.



సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లాపెగడపల్లి మండలం రాములపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ (మల్లారెడ్డి) గారి తండ్రి రాములు గారు ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.?ఈ క్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు మరియు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వారి నివాసానికి చేరుకుని, మృతి చెందిన రాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మల్లారెడ్డి గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.?ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..

బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు



దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ,అధికారంలోకి రావడానికి వాగ్దానాలు చేసి రైతుల్ని మోసం చేశారని బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం కోరుట్ల నియోజకవర్గంలో సైకిల్ యాత్రను నిర్వహించబోతున్న సందర్భంగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేయనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని రైతులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు తో పాటు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, నాయకులు గడ్డం నర్సారెడ్డి, ఇల్లెందుల కాంతయ్య, గాండ్ల గంగారాజ్యం, ఎర్ర రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో శనివారం రోజున నిరుపేద కుటుంబానికి చెందిన టేకుల గంగారం అనే వ్యక్తి మృతి చెందడం జరిగింది ఆయన అంత్యక్రియల కోసం బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గారు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం మాజీ ఎంపీటీసీ శివకాంత్ గారు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ పొతంగల్ మండల నాయకులు సూధం నవీన్ స్థానిక బి.ఆర్.ఎస్ నేతలు బేగం శ్రీనివాస్ మహాదేవ్ చంటి తదితరులు పాల్గొన్నారు



ఘగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కార్యాచరణ ప్రణాళిక..

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

మెట్‌పల్లి జగిత్యాల జిల్లాలోని ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ధ్యేయంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితిహొహొరిజిస్టర్ నెంబర్ 862హొహొఅధ్వర్యంలో రాజకీయాలకతీతంగాహొహొఉద్యమ కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి తెలిపారు మెట్ పల్లిలో శనివారం నాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధితో పాటు మెట్ పల్లిహొహొకోరుట్ల ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులుహొహొప్రజా ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితిహొహొరిజిస్టర్డ్ నెం. 862హొహొఉద్యమిస్తుందని వెల్లడించారుహొహొగత ప్రభుత్వ హయాంలో పాలకుల తప్పుడు విధానాల కారణంగా ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన కారణంగా చెరుకు రైతులతో పాటు షుగర్ ఫ్యాక్టరీపై ఆధారపడ్డ ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరవ తీసుకొవాలని కోరారు. మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ



ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి వేగవంతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు చేపట్టాలని లేకపోతే కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడుహొహొతెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ జిల్లా కార్యదర్శిగా సోమారపు సామెల్ నియామకం..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శిగా సోమరపు సామేలు నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు జిల్లా కార్యదర్శి సోమారపు సామెల్ కృతజ్ఞతలు తెలియజేశారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్మిక మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామికి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డికి, ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. నాకు లభించిన ఈ పదవి ఒక హోదా కాదని ప్రజల కోసం పనిచేసే బాధ్యతని ఆయన తెలిపారు.సమాజంలో అణగారిన వర్గాలకు హక్కులు,సమానత్వం, సామాజిక,న్యాయం,సంక్షేమం అందేలా తన వంతు కృషి చేస్తానని ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలుస్తన ని పార్టీ అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో నిబద్ధతతో



పనిచేస్తానని ఆయన అన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు ప్రజాప్రతినిధులు, అభిమానులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సర్ సర్వేతో ఓట్లు తొలగించడం అన్యాయం.!

ఆర్టీఐ జిల్లా కోకన్వీనర్ కుమార్ యాదవ్

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

ఎస్ఐఆర్ సర్వే పేరుతో ఓట్లను తొలగించడం అన్యాయమని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కోకన్వీనర్ చింతల కుమార్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఎన్నికల సిబ్బంది తప్పిదంతో అమాయక ఓటర్లను జాబితా తొలగించి నోటీస్ లు జారిచేయడంపై ఓటర్లు అయోమయానికి గురివుతున్నట్లుగా వాపోయారు.కేంద్ర ఎన్నికల కమిషన్ వెంటనే సర్ ప్రక్రియను ఆపాలని డిమాండ్ చేశారు.నోటీస్ జారీ చేసిన ఏఓటరుకైన సంబంధించిన బిఎల్ఓ ఆ ఓటరు ఇంటికి వెళ్లి పత్రాలు సేకరించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలనే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు అమలు కావడం లేదన్నారు.

ఓటర్లు విచారణకు సంబంధించిన కార్యాలయానికి హాజరు




కావాల్సిన అవసరం కూడా లేదనే నిబంధన ఆచరణకు నోచుకోవడం లేదన్నారు.

3లో

తిప్పతీగ రసంలో పసుపు కలిపి తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?

ఆరోగ్యానికి చిన్నపరీక్ష!



జెస్టేషనల్ డయాబెటిస్.. మహిళల్లో గర్భధారణ సమయంలో కనిపిస్తుంది. చాలామందిలో ప్రసవం తర్వాత తగ్గిపోతుంది. కానీ, మూడింట ఒకవంతు మంది మహిళలు.. డెలివరీ తర్వాత కూడా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారట. ఈ క్రమంలో కాన్పు తర్వాత 'గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్' చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ, చాలామంది మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రసవం తర్వాత పిల్లల కోసమే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. 'టాలరెన్స్ షుగర్ పరీక్ష'కు చాలామంది మహిళలు విముఖత చూపుతున్నారని తాజా పరిశోధన ఒకటి తేల్చింది. కెనడాకు చెందిన లునెన్‌ఫీల్డ్ – టానెన్‌బామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ఈ పరిశోధన వివరాలను 'డయాబెటిస్ కేర్' ప్రచురించింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 'గ్లూకోజ్ టాలరెన్స్' పరీక్ష చేయించుకోవాలంటే.. బాలింతలు రాత్రిపూట ఉపవాసం ఉండి, మరుసటి రోజు ఉదయం పరీక్షకు రావాల్సి ఉంటుంది. శాంపిల్ ఇచ్చిన తర్వాత.. ఆహారం తీసుకొని, మళ్లీ రెండు గంటలపాటు వేచి ఉండి, మరోసారి రక్తం శాంపిల్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో, ఎక్కువ సమయంపాటు వేచి చూడటం, రాత్రిపూట ఉపవాసం.. ఇలాంటి కారణాలతో మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడానికి విముఖత చూపుతున్నారట. ఈ సమస్యను గుర్తించిన అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య.. ఈ పరీక్ష వ్యవధిని ఒక గంటకు తగ్గించాలని సిఫార్సు చేసింది. ఇలా, ఒక గంటలో పూర్తిచేసే పరీక్ష.. రక్తంలో చక్కెర స్థాయిలను కచ్చితంగా అంచనా వేస్తుందని పరిశోధనలో తేలింది. ఇందులో భాగంగా.. 369 మంది మహిళలను ఎంపికచేసింది. వీరిలో కొందరికి ప్రసవానంతరం రెండు గంటల టాలరెన్స్ టెస్ట్ చేయగా.. మరికొందరికి గంటలో పూర్తయ్యే పరీక్ష నిర్వహించారు. ఆశ్చర్యకరంగా.. రెండు రకాల పరీక్షల ఫలితాలు సరిపోలినట్టు పరిశోధకులు వెల్లడించారు. ఈ చిన్న పరీక్షతో భవిష్యత్తులో షుగర్ వ్యాధి ముప్పు నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

వ్యర్థం కాదు.. బలం!



చెత్తబుట్టలో పడేసే వంటింటి వ్యర్థాలు.. పెరటి మొక్కలకు బలాన్ని ఇస్తాయి. సహజసిద్ధమైన ఎరువుగా పనిచేసి.. మొక్కలు ఏపుగా పెరిగేందుకు సాయపడతాయి. మట్టిసారాన్ని పెంచడంతోపాటు రసాయనాల ముప్పునూ తగ్గిస్తాయి. మరి.. మొక్కల ఎదుగుదలను ప్రోత్సహించే ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా!. %శ్రీ% ఆరోగ్యానికి మేలుచేసే గ్రీన్ టీ.. మొక్కల ఎదుగుదలలోనూ ముందుంటుంది. వేడినీటిలో ముంచి పక్కన పడేసిన 'గ్రీన్ టీ' బ్యాగుల్లోని తేయాకును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇది మొక్కలకు సహజ ఎరువుగా పనిచేస్తుంది. దీన్ని అలాగే మొక్కల మొదళ్లలో వేస్తే సరిపోతుంది. దీంతోపాటు ఒక లీటర్ నీటిలో కొన్ని గ్రీన్ టీ బ్యాగులు వేసి.. కొన్ని గంటల పాటు నాననివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగులను బాగా పిండేసి.. ఆ నీటిని మొక్కలపై పిచికారీ చేయాలి. ఇలా చేస్తే.. మొక్కలు మరింత ఏపుగా పెరుగుతాయి. మొక్కలను చీడపీడల నుంచి కాపాడటంలో ఉల్లిపొట్టు కీలకపాత్ర పోషిస్తుంది. బయట పడేసే ఉల్లిపొట్టును మొక్కల పొదల్లో వేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఐదు లీటర్ల గోరు వెచ్చని నీటిలో 20 – 30 గ్రా. ఉల్లిపొట్టు వేసి.. నాలుగు రోజులపాటు పక్కన ఉంచాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని మొక్కలపై పిచికారీ చేస్తే.. మొక్కలకు బలం వస్తుంది. తొక్కే కదా!' అని పారేసే అరటి తొక్కలోనూ.. మొక్కలకు అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉంటాయి. అరటిపండు తొక్కల్ని మొక్కల మొదళ్ల వద్ద వేసి.. దానిమీద కొద్దిగా మట్టిని కప్పాలి. కొన్నిరోజులకు ఆ తొక్కలు మట్టిలో కలిసిపోయి.. ఎరువుగా మారుతాయి. ముఖ్యంగా, పూల మొక్కలు విరివిగా పూసేందుకు ఈ ఎరువు అద్భుతంగా పనిచేస్తుంది.

అందానికి ఆహారం



వేసవిలో అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రానినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి. విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడంతోపాటు ముడతలు పడకుండా చూస్తాయి. ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు.

వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?



మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్‌ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

అధిక బరువు తగ్గుతారు..: వాల్ నట్స్‌లో ఆల్ఫా-లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్ల కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

చర్మ సంరక్షణకు..: వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

కండరాల పనితీరుకు..: వాల్ నట్స్‌లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు రోజూ వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌లో ఉండే మెగ్నిషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీని వల్ల మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వాల్ నట్స్‌లో అధికంగా ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇలా వాల్ నట్స్‌ను రోజూ తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

ఉల్లి, వెల్లుల్లి కలిపితింటే



ఏం జరుగుతుంది? ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? దీనికి నిపుణులు చెబుతున్న సమాధానాలు ఇవిగో%శ్రీ%రెండిట్లో పోషకాలు: ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది. రెండిట్లోనూ యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, వీటిని కలిపి తీసుకోవడం వల్ల మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పదేపదే జబ్బు పడకుండా ఉంటాం. మైగ్రెయిన్ నుంచి ఉపశమనం: అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవాళ్లు ఉల్లి, వెల్లుల్లిని కలిపి తినాలి.

ఇలా చేస్తే కొంతకాలానికి ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, పార్శ్వపు నొప్పి (మైగ్రెయిన్)తో బాధపడుతున్న వారికి కూడా ఈ రెండు మంచి ఔషధాలుగా పనిచేస్తాయి. అయితే, ఇలా కలిపి తినడానికి ముందు డాక్టర్ సలహా తీసుకుని ఆచరించడం మంచిది. కొలెస్ట్రాల్‌కు బై బై: శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు కూడా ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం మంచిది. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తాయి. ఉల్లి, వెల్లుల్లిలో విటమిన్ బి, సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.

తిప్పతీగ రసంలో పసుపు కలిపి తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?



ఆయుర్వేదంలో ఎన్నో రకాల మూలికలు, మొక్కలు మనకు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల మొక్కలు మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతాయి. కానీ అలాంటి ఔషధ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. వాటిల్లో తిప్పతీగ కూడా ఒకటి. తిప్ప తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తించవచ్చు. ఈ మొక్క తీగ జాతికి చెందినది. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తిప్పతీగ మనకు ఎక్కువగా కనిపిస్తుంది. తిప్ప తీగ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. ఈ రసంలో కాస్త పసుపు కలిపి తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.


రోగ నిరోధక వ్యవస్థకు..: తిప్పతీగ రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక కప్పు నీటిలో కలపాలి. అందులోనే కాస్త పసుపు, మిరియాల పొడి, దాల్చినచెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఈ పదార్థాలు కొందరిలో అలర్జీలను కలిగించవచ్చు. కనుక అలర్జీ సమస్య ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు. ఈ విధంగా తయారు చేసిన తిప్పతీగ మిశ్రమాన్ని తాగితే అనేక లాభాలు కలుగుతాయి. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల అనేక ఔషధ గుణాలు లభిస్తాయి. అనేక రోగాలను తగ్గించుకోవచ్చు. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఎలాంటి రోగం అయినా సరే తగ్గిపోతుంది.

అనేక వ్యాధులు నయమవుతాయి..!

కీళ్లు, మోకాళ్ల నొప్పులకు..: తిప్పతీగ మిశ్రమంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల సమస్యతో బాధపడుతున్నవారు రోజూ ఈ మిశ్రమాన్ని తాగితే ఫలితం ఉంటుంది. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే మోకాళ్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు ఉండవు. అలాగే కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే ఎంతో ఫలితం ఉంటుంది.

డయాబెటిస్ అదుపులో..: తిప్పతీగలో షుగర్‌ను తగ్గించే గుణాలు ఉంటాయి. అలాగే ఈ మిశ్రమంలో కలిపిన అన్ని పదార్థాలు కూడా షుగర్‌ను గణనీయంగా తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ సేవిస్తుంటే షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. తిప్పతీగ, పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే మొటిమలు, వాపులు తగ్గుతాయి. ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తుంది. చర్మం మృదువుగా కూడా ఉంటుంది. ఈ మిశ్రమం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ మీరు ఏదైనా వ్యాధికి మందులను వాడుతుంటే ఆయుర్వేద వైద్యులను సంప్రదించి దీన్ని వాడడం ఉత్తమం. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంటుంది.

సోప్ నెయిల్స్ చూశారా?!



నో మేకప్ లుక్ ఇప్పుడు ట్రెండింగ్. ఇంతకు మునుపులా లేయర్ల లేయర్ల మేకప్ వేసుకుని హీరోయిన్‌లా కనిపించాలన్న ట్రెండు పోయి, హీరోయిన్లు కూడా మేకప్ లేకుండా కనిపించాలనుకునే రోజులు వచ్చాయి. మనిషి ఎంత నేచురల్‌గా కనిపిస్తే అంత అందం అన్నట్టు భావిస్తున్నారిప్పుడు. గోళ్ల విషయంలోనూ అచ్చం అదే పోకడ వచ్చింది. 'సోప్ నెయిల్స్' ఫ్యాషన్ మనకు ఆ విషయాన్నే చెబుతుంది. చూడగానే లేత గులాబీ రంగులో, తెల్లగా, ఆరోగ్యంగా, అప్పుడే మెనిక్యూర్ చేసిన గోళ్లలా శుభ్రంగా కనిపించడం వీటి ప్రత్యేకత. ఇందుకోసం లేత రంగుల్లో (న్యూడ్ షేడ్స్) ఉండే మ్యాటీ ఫినిష్ గోళ్ల రంగుల్ని ఎంచుకుంటున్నారు. పైన గాజులా కనిపించాలనుకుంటే గ్లాసీ ఫినిష్ కోట్‌కు ఓటు వేస్తున్నారు. కొంతమంది సబ్బు నురగల్ని పోలినట్టు లైట్‌గా కోట్‌ను వేస్తున్నారు. ఫేక్ నెయిల్స్ అదేనండీ ఆర్టిఫీషియల్ గోళ్లు పెట్టుకున్నా వాటిని ఇలాగే సింపుల్‌గా కనిపించేలా ముస్తాబు చేస్తున్నారు. ఫ్యాషన్ లేదా సింపుల్ లుక్ ఏదైనా అప్పుడే స్నానం చేసినట్టు శుభ్రంగా కనిపించే ఈ గోళ్లు చక్కగా సరిపోతాయి. ఆరోగ్యమే అసలైన అందం మరి అంటున్నాయన్న మాట ఈ ట్రెండింగ్ సోప్ నెయిల్స్!

'బరువెక్కుతున్న' భారత్



భారత్ ఊబకాయుల నిలయంగా మారుతున్నదని లాన్సెట్ నివేదిక హెచ్చరించింది. 2050 నాటికి దేశంలో 45 కోట్ల మంది ఊబకాయులు ఉంటారని అంచనా వేసింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా వయోజనులు ఊబకాయం బారినపడతారని తేల్చింది. 2021లో చైనా తర్వాత భారత్‌లోనే స్థూలకాయులు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. పిండి పదార్థాలు, తీపి పదార్థాలను తినడం తగ్గించి, ప్రొటీన్లను ఎక్కువగా తీసుకోకపోతే యువత, పిల్లలు స్థూలకాయం బారిన పడే ప్రమాదం మరింత పెరుగుతుందని హెచ్చరించింది.

వెల్లుల్ల ప్రయోగిల్లును సందర్శించిన దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లామెట్‌పల్లిహోహోమండలం వెల్లుల్ల గ్రామంలో గల ప్రయోగిల్లు సంస్థ ను సందర్శించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కమిటీ సభ్యులు వెల్లుల్ల గ్రామంలో బాల బాలికలకు మహిళలకు యువతకు ప్రయోగిల్లు సంస్థ ద్వారా చేతనందిస్తూ ఉపాధి మార్గాలను చూపిస్తున్న సంస్థ మహిళలకు బాలికలకు యోగ మరియు ఇండోర్ అవుట్డోర్ స్పోర్ట్స్ కు ప్రోత్సహిస్తున్నట్టు తెలుసుకున్న దిశా కమిటీ సభ్యులు ప్రయోగిలను సందర్శించారు ఈ సందర్భంగా ప్రయోగిల్లు వాలంటరీ ప్రదీప్ దిశా కమిటీ సభ్యులను సాధారణంగా ఆహ్వానించి సంస్థ యొక్క విధివిధానాలను తెలియజేశారు జగిత్యాల జిల్లా దిశ కమిటీ అధ్యక్షురాలు వడ్డాట శ్రీదేవి మాట్లాడుతూ ప్రయోగిల్ అనే సంస్థ ఒక మారుమూల గ్రామంలో ఉండి మహిళలకు బాలికలకు ప్రోత్సాహం అందిస్తున్న సంస్థ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలు తను నేర్చుకున్న స్కిల్స్ ఇతరులకు ఉపయోగపడేలా ప్రతి ఒక్కరూ సంస్థ మనుగడకు కృషి చేయాలని కోరారు ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ప్రయోగిల్లు నిర్వాహకులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్



అసోసియేషన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ప్రయోగిల్లు నిర్వాహకులతో పాటు జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షురాలు ఒడ్డాటా శ్రీదేవి ఉపాధ్యక్షురాలు నన్నపరాజు సుజాత పోతు వినోద చర్లపల్లి మంజుల కాందేసు విజయ చెరుకు గంగా లక్ష్మి వడ్డాట రాధా స్వప్న లతా జిక్కి సుజాత జిల్లా కమిటీ అడ్వైజర్ నన్నపు రాజు రవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

180 మందిని ప్రయాణికులను రక్షించిన రియల్ హీరో స్మిత్ మచ్చర్‌కు పాలాభిషేకం చేసిన బిజెపి

టి సత్యనారాయణ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

భారతావనికి వన్నె తెచ్చి ఒక భారీ టెర్రరిస్ట్ దాడి నుంచి ప్రత్యక్షంగా 180 మంది ప్రయాణికులను పరోక్షంగా (అమెరికన్ ట్విన్ టవర్స్ ఉగ్రవాద దాడి) లాగా వేలాది మందిని రక్షించి ఒక భారీ ఉగ్ర కుట్రను పటాపంచలు చేసిన మన భారత వాయు కెరటం రియల్ హీరో స్మిత్ మచ్చర్ చిత్రపటానికి పెద్దపల్లి జిల్లా మంథని ప్రధాన అంబేద్కర్ చౌక్ లో శుక్రవారం సాయంత్రం పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ముదిరాజ్, మాట్లాడుతూ దుబాయ్ నుంచి ఇజ్రాయిల్ వెళుతున్న ఏరోప్లేన్ లో కోపాయిలట్ వేషంలో ఉన్న ఒక ఉగ్రవాది కెప్టెన్ స్మిత్ మచ్చర్ పై ఆకస్మిక దాడి చేసి అతన్ని చంపి ఏరోప్లేన్ ని తన ఆధీనంలోకి తీసుకొని ఒక భారీ ఉగ్ర కుట్ర చేద్దామని ప్రయత్నించగా ఆ దాడిలో కెప్టెన్ దారుణంగా గాయాల పాలైనప్పటికీ అత్యంత ధైర్య సాహసాలతో ఆ ఉగ్రవాదిని ఎదుర్కొని ప్రయాణికుల చేతిలో అతన్ని బంధింపజేసి సుమారు 17000 అడుగుల ఎత్తు నుండి రక్త మోడుతున్న శరీరంతో ప్రయాణికులను రక్షించాలని తపనతో అత్యంత చాకచక్యంగా సేఫ్గా ఏరోప్లేన్ ని ల్యాండ్ చేయడం జరిగింది.

మన భారత కెప్టెన్ చూపించిన ధైర్యసాహసాలకు ప్రపంచ అధినేతలు గొప్పగా కీర్తించగా ఇజ్రాయిల్ ప్రధాని బెంజమన్ నేతన్యకు ఏకంగా హీరో ఆఫీస్ స్మై అనే పేరుతో కీర్తించడం మన దేశానికే



గర్వకారణం. ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్ మచ్చర్ కి ఫోన్ చేసి అతడు త్వరగా కోలుకోవాలని కోరడం జరిగింది. మా మంత్ ని పట్టణ భారతీయ జనతా పార్టీ నుండి కూడా నెట్వర్క్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తూ ... మా మంథని యువత కూడా ఇలాంటి ధైర్య సాహసోపేత దేశభక్తి కలిగి ఉండాలని తాము నిర్వహిస్తున్న విధులు పట్ల అత్యంత నిజాయితీ ప్రదర్శించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్,సీనియర్ నాయకులు నారమల్ల కృష్ణ మాజీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ఎడ్ల సాగర్ పట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్ నాయకులు ముస్కుల ప్రభాకర్ రెడ్డి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే మధూకర్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



మంథని పట్టణంలోనీ మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన గడిపెల్లి శ్రీనివాస్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభినందించారు. రెండు రోజుల క్రితం జరిగిన మైత్రీ ఆటో యూనియన్ ఎన్నికల్లో శ్రీనివాస్ విజయం సాధించారు. ఈక్రమంలో శనివారం పట్టణంలోని రాజగృహలో శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఆటో డ్రైవర్‌ల సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, యూనియన్‌కు అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

గోదావరి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ హెడ్ ఆఫీస్‌ను సందర్శించిన మంథని విలువైన ఖాతాదారులు..

టి సత్యనారాయణ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

మంథని ప్రాంతానికి చెందిన గోదావరి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ విలువైన ఖాతాదారులు నాందేడ్‌లోని బ్యాంక్ హెడ్ ఆఫీస్‌ను సందర్శించారు. బ్యాంక్ నిర్వహించిన వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం)సందర్భంగా వారు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్యాంక్ వ్యవస్థాపకులు, చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంథని ప్రాంత ఖాతాదారులు బ్యాంక్‌పై చూపుతున్న ఆదరణకు బ్యాంక్ చైర్‌పర్సన్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "మీరు ఈ సమావేశానికి రావడం చాలా సంతోషంగా ఉంది. త్వరలోనే గోదావరి అర్బన్ మంథని శాఖను సందర్శిస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని శాఖ మేనేజర్ నాగుల రమేష్, కొరవేణ రమేష్, లక్కాకుల శంకర్తో పాటు ఖాతాదారులు సిరిపురం సురేష్, గాదె శంకర్, రావుల సతీష్, రేగటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. మంథని ప్రాంత ఖాతాదారులు నాందేడ్ హెడ్ ఆఫీస్‌ను సందర్శించి, వార్షిక సాధారణ సమావేశంలో పాల్గొనడం గోదావరి





అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ మరియు మంథని ఖాతాదారుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.

మంథని మార్కెట్ శంకుస్థాపన చేసి 19 నెలలు డిస్మెంటల్ చేసి నాలుగు నెలలు ఇంకెప్పుడు నూతన మార్కెట్ నిర్మాణం పనులు ప్రారంభిస్తారు : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని లో నూతనంగా నిర్మించనున్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను మాజీ ఎమ్మెల్యే పుట్ట.మధుకర్, శనివారం సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఈఈ అధికారులతో ఫోన్ మాట్లాడి మార్కెట్ నిర్మాణంలో జాప్యంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంథని పుట్టినప్పుడే ఈ మార్కెట్ పుట్టిందని, ఈ మార్కెట్ ఆనవాళ్లు ఉండవద్దని, చరిత్ర కనబడనీయవద్దని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కుట్రలు చేస్తున్నాడని అన్నారు. నాలుగు నెలల క్రితం మార్కెట్ నిర్మాణం కోసం ఉన్న మార్కెట్‌ను డిస్మెంటల్ చేశారని,



ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడంతో ఫోన్లో కమీషనర్‌తో మాట్లాడితే డిజైన్స్‌కే సమయం గడిచిపోయిందని చెప్తున్నరని, అంటే నాలుగు నెలలు డిజైన్స్‌కు పోతే కట్టడానికి ఇంకా ఎన్ని ఏండ్లు పడుతుందో మంత్రి మున్సిపల్ అధికార యంత్రాంగం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కూరగాయాలు అమ్ముకునేటోళ్ల ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు వెనుకబడిన కులాలు రెక్కఆడితేనే డొక్కాడని



బీద కుటుంబాలు చెట్టుకొకరు పుట్టకొకరిని చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడటం మంచిది కాదని వ్యాపారులను ఇలా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వచ్చే ఏడాది పుష్కరాలు వస్తయని, అప్పటిలోగా మార్కెట్ పూర్తి కాకపోతే చిరువ్యాపారులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంబంధించిన మున్సిపల్ అధికార యంత్రాంగం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికైనా మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించండి అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ ఎంపీటీసీ మిరియాల ప్రసాదరావు, మూడో వార్డు కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ ఆకుల రాజబాబు, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, తిరుపతి,మైనార్టీ నాయకులు. ఎస్.కె యాకూబ్ జావీద్ ఖలీల్ ఖాన్, ఇర్ఫాన్, మరియు బిఆర్ఎస్ నాయకులు కూరగాయలు అమ్ముకునే మహిళలు తదితరులు పాల్గొన్నారు..

సిపిఐ నాయకుడు గణేశుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధుకర్



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో సీపీఐ నాయకులు బూడిద గణేష్ ఇటీవల కరీంనగర్ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గుండె శస్త్రచికిత్స జరగగా, ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గణేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గట్టయ్య, కమాన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుదరి సత్యనారాయణ గౌడ్, అడ్వకేట్ జంజల శేఖర్, మూడో వార్డ్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ మంథని లక్ష్మణ్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బండారి శ్రీకాంత్ బిఆర్ఎస్ నాయకులు ఓదెలు తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణ కోసం ఉచిత మొక్కల పంపిణీ..





యస్వి రమణ ప్రత్యక్ష సాక్షి

జగిత్యాల జిల్లా కేంద్రం లోని ధరూర్ క్యాంప్‌లో ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు .. స్థానిక శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో వార్డ్ కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు ఆధ్వర్యంలో వార్డు లోని ప్రజలకు ఉచిత మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదలే లక్ష్యంగా చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో వార్డు ప్రజలు విశేషంగా స్పందించారని, పెద్ద ఎత్తున యువతులు, మహిళలు, స్వయం సహాయక సంఘాల (ూఎ+) ప్రతినిధులు తరలివచ్చి వివిధ రకాల మొక్కలను స్వీకరించారని . వార్డులో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నాటిన మొక్కలను సంరక్షించి భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని కోరారు .

మూడు లక్షల ఎల్ ఒసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం మంథని మండలంలోని ఖాన్సాయి పేట గ్రామానికి చెందిన మెరుగు రాజయ్య, రూ 3,00,000 లోకల్ ఎల్ ఓ ఎస్ మంజూరు చేసి ఇప్పించారు.. మంథని నియోజకవర్గం మంథని మండలంలోని ఖాన్సాయి పేట గ్రామానికి చెందిన మెరుగు రాజయ్య, అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన (3,00,000 ఎల్ ఓ సి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సి ఎం ర్ ఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశే వీరికి 3,00,000 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. సందర్భంగా



వారికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలుపగలరు.

ఉత్పత్తి భద్రత నాణ్యతకు తొలి ప్రాధాన్యం జిఎం ఎన్. రాధాకృష్ణ



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి కాసిపేట వన్ ఇన్‌క్లైన్ గనిలో జీఎం ఎన్ .రాధాకృష్ణ విస్తృత తనిఖీ ?ఉత్పత్తి, భద్రత, నాణ్యతకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ,?సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా పరిధిలోని కాసిపేట-1 ఇన్‌క్లైన్ గనిలోని 3 సీమ్ నార్త్ వర్కింగ్స్‌ను ఏరియా జనరల్ మేనేజర్ జీఎం ఎన్ .రాధాకృష్ణ శనివారం పరిశీలించారు.?ఈ సందర్భంగా ఆయన గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. గని ఉత్పత్తి ఉత్పాదకతను మరింతమెరుగుపరచడానికి అధికారులు, కార్మికులు కలిసికట్టుగా కృషి చేయాలనిపిలుపునిచ్చారు.ఉత్పత్తి సాధనతో పాటు రక్షణ భద్రత బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతూ లక్ష్యాలను సాధించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జీఎంతో పాటు కాసిపేటవన్ ఇన్‌క్లైన్ మేనేజర్ డి. సతీష్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్, సర్వే ఆఫీసర్ రవీందర్, అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి : సర్పంచ్ దండేవేన సంధ్యా బానేష్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు కిశోర బాలికలకు మంచి పోషకాహారం అందించడం అవసరమని సర్పంచ్ దండేవేన సంధ్యా బానేష్ అన్నారు. శనివారం జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రక్తహీనతను నివారించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. మన పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే మన గ్రామం అభివృద్ధి చెందుతుందని అందుకే ప్రతి తల్లి తన పిల్లలకు సమతుల్యమైన ఆహారం అందించాలన్నారు. ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషకాహారాన్ని అందుబాటులో ఉన్న మేరకు ప్రతిరోజూ ఆహారంలో తీసుకోవాలన్నారు. తల్లి ఆరోగ్యంగా, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండేలా గ్రామ పంచాయతీ తరఫున



అవసరమైన సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పుష్పలత, సూపర్వైజర్ సరిత,అంగన్వాడి టీచర్లు బరిబద్దుల స్వరూప, మట్ట శారద, వంగళూరి కళావతి, అక్కపాక వరుణ, రమాదేవి, ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మి, వార్డు సభ్యులు దేవుళ్ళ లక్ష్మీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com